కథ

# సంధ్యంటే.. ప్రాణం!



ట్రైన్ వస్తుందనగానే నా మనసు ఆనందంతో తల్లడిల్లేది. ట్రైన్ ఆగాక నా చూపులు బాణాల్లా మారుతాయి. మరు నిమిషమే కన్నులు మూతబడతాయి. ఆ రోజు వెళ్లిన సంధ్య ఇంతవరకు రాలేదు. ఆమె కోసం చూసి చూసి నా కళ్లు వాచిపోయాయి. జుట్టు చెదిరి, గడ్డం పెరిగింది. ఆమె కోసం అన్నీ వదులుకొని పిచ్చివాడిలా తిరుగుతున్నాను. మళ్లీ ఆమెతో

- జి. సుధాళ్

ఆడాలనీ...పాడాలనీ...నడవాలనీ... ఎన్నెన్నో కలలు కంటున్నాను. విరిగిపోయిన ఫ్లూటులా, తెగిపోయిన గాలిపటంలా, మూగబోయిన వీణలా, ఆమె కోసం నిరీక్షిస్తున్నాను... అంతలో ట్రైన్ వచ్చి ఆగింది. అయిష్టంగానే ట్రైన్ వైపు చూశాను. అప్పుడు నా కన్నులు తడ బడ్డాయి. కళ్లు పెద్దవి చేసుకొని చూశాను. యస్! ఆ నీలం రంగు చీరలో కనిపిస్తుంది నా సంధ్యే...! ఎంత మారిపోయింది. ఈ ఐదేండ్లలో నా సంధ్యకు ఎంత మార్పు వచ్చింది...

000

పచ్చని పొలాలు... గాలివీస్తే జోలపాడే

పైరూ... వినడానికి వింపుగా ఉండే తుమ్మెద రాగాలు... సముద్రాన్ని చూసి నింగి ముద్దెట్టుకున్నప్పుడు అక్కడే ఉండాలని ఎంచింది. అప్పుడు టైం ఉదయం ఎనిమిది గంటలు. సంధ్య కోసం ఎదురు చూస్తున్నాను. క్షణాలు నిమిషాలయ్యాయి. నిమిషాలు గంటలైనపుడు బడిగంట మ్రోగింది. మాస్టారు కొడతాడేమోనని భయంతో పొలాల గట్టు వెంబడి పరిగెత్తి ఆయాసంతో స్కూలుకి చేరుకున్నాను. నేననుకున్నదే నిజమైనది. మా మాస్టారు క్లాస్ రూం ముందు నిల్చున్నాడు. అంతే... భయంతో ఆ రోజు స్కూలు వెనకాల ఉన్న చింతచెట్టు దగ్గర కూర్చున్నాను. సాయంత్రం గంట మ్రోగేవరకు అక్కడే ఉన్నాను. అందరూ ఎవరింటికి వాళ్లు వెళుతున్నప్పుడు నేను బయలుదేరాను. అప్పుడు సంధ్య కనిపించింది. ''సంధ్యా....సంధ్యా...!' అని పిలిచాను. సంధ్య వెనక్కి తిరిగి ఓ నిమిషం పాటు ఆగింది.

''ఏయ్ మురళి! ఎక్కడికెళ్లావ్? నీ గురించి మాస్టారు అడిగితే ఏం చెప్పలేకపోయాను... తెలుసా?" అంది కోపంగా నొసలు ముడి వేసి. అప్పుడు ఏం మాట్లాడలేకపోయాను. మౌనమే మిగిలింది. స్కూలుకు మా ఇంటికి మధ్య పొలాలు అడ్డు. చాలా దూరమే నడవాలి. సంధ్య ఇల్లు మా ఇంటినుంచి నాలుగో ఇల్లు. అయినా ఇంతవరకు వాళ్ల ఇంటికి వెళ్లనే లేదు. వెళ్లాలంటే భయం! వాళ్ల నాన్న గుడ్లు నిమిరాడంటే... నాకే కాదు! ఊర్లో వాళ్లకి కూడా భయమే! అప్పుడప్పుడు సంధ్యనే మా ఇంటికి వచ్చినప్పుడు చాలా సేపు కబుర్లు చెప్పుకుంటాము. సంధ్యతో నా పరిచయం పదేండ్లు. సంధ్యతో కాకుండా ఇంకెవరితో స్నేహం చేయలేదు ఇంతగా.

''సంధ్య! ఏదైనా మాట్లాడు సంధ్య..." తడబడ్డాను.

''ఏం మాట్లాడాలి?" అంది నా వైపు తిరిగి

''ఆ సంధ్య! నిన్నరాత్రి నా కల్లో నీకు బాగా జ్వరం వచ్చిందట... నేనేమో మీ ఇంటికొచ్చి నీకు మందులు వేయించి నిద్రపోయేంత వరకు నీ దగ్గరే కూర్చున్నానంట... కాని నువ్వే! నన్ను వెళ్లమన్నావు... నాకు నిన్ను విడిచి వెళ్లడానికి నా మనసు కొంచెం కూడా అనుమతించలేదు. నేను వెళ్లను...వెళ్లను... అని కలవరిస్తున్నానని అమ్మ చెప్పింది." నేను సంధ్యనే చూస్తున్నాను. ఆమె ముసిముసి నవ్వులు నన్ను మైమరింపచేశాయి. అక్కడే ఆగిపోయాను. మరునిముషమే నా కళ్లలో నీళ్లు తిరిగాయి. నన్ను చూసిన మరుక్షణమే సంధ్య నవ్వు కనుమరుగైంది.

''మురళి!..." అంటూ దగ్గరికొచ్చి "ఆ కన్నీళ్లేంటి? ఏమైంది?" అది నొసలు చిట్లించి.

''పరీక్షలు అయిపోగానే మీ అమ్మమ్మ వాళ్ల ఇంటికి



వెళతావట... నిజమేనా?" మెల్లగా అన్నాను.

"ఊ...అవును! నీకెలా తెలుసు?" అంది.

"నాకు రవిగాడు చెప్పాడు..."

సంధ్య ఏమీ మాట్లాడకుండా ముందుకు నడిచింది.

నేను నడవడం ప్రారంభించాను.

"నువ్వు వెళితే నాకు ఎవరున్నారు? నీతో తప్పా నేను ఎవ్వరితోనూ స్నేహం చేయలేదు ఇంతగా... పైగా నువ్వు లేకుండా ఒక్కరోజైనా నేనుండగలనా?... సంధ్య! నేనూ నీతో వస్తాను..." అన్నాను అధైర్యంగా.

"ఏమైంది నీకు? నేను వెళ్ళి అక్కడే ఉంటాననుకున్నావా? ఏదో ఒక మాసం...లేక రెండు మాసాలు... అంతే! ఈ మాత్రానికే అలా కంగారుపడితే ఎలా?" కోపంగా అంది.

చాలా సేపు ఆలోచించి "సరే! అప్పుడప్పుడు ఉత్తరం రాస్తుండు..." అన్నాను.

"ఊ" అని తలూపింది.

000

సంధ్యతో మాట్లాడి కనీసం వారమయింది. అసలు సంధ్య ఇంట్లో ఉందో, లేదో కూడా తెలియదు!

"ఏరా! పరీక్షలు మంచిగా రాయలేదా? మొన్నటి నుంచి సిన్నబోయి ఉంటున్నావు?" అంది అమ్మ.

కాని అమ్మ మాటలు నా చెవికి దూరంగానే ఉన్నాయి.

"అడిగేది నిన్నేరా? మాట్లాడవేం?" ఈసారి కోపంగా అనే సరికి ఉలిక్కిపడి" లేదమ్మా! బాగానే రాశాను...." అన్నాను.

కానీ అమ్మకు నా మీద చాలా ప్రేమ. మెల్లగా నా దగ్గరికొచ్చి "నాయనా! నీవు పడుతున్న బాధను ఈ తల్లి అర్థం చేసుకోలేదనుకున్నావా?" అని అనగానే అమ్మ గుండలపై వాలి కన్నీరు కార్చాను.

"అయినా ఇప్పుడేమయిందయ్యా? బాధపడుతున్నావ్?" అంది.

"అమ్మా! సంధ్య ఊరెళ్లుతుంది..."

"అందుకా నీ బాధ! పోనీ... నువ్వు కూడా మీ అమ్మమ్మ వాళ్లింటికి వెళుదువులే!..." అంది.

సంధ్యతో ఒక్క రోజు కూడా మాట్లాడకుండా ఉండలేను. ఇప్పుడు తను నెలలకొద్ది కనిపించకుంటే..." మెల్లగా అన్నాను. "సంధ్యంటే ఎంత ప్రేమరా... ఇప్పుడే ఇంత ప్రేముంటే రేపు నిన్ను కాదని వేరే పెళ్లి చేసుకుంటే..." అమ్మ ఆ మాట అనగానే నొసలు ముడివేసి "అమ్మా! ఏంటమ్మా నువ్వు చెప్పేది? సంధ్యను నేను పెళ్లి చేసుకోవడమేంటి?" అన్నాను.

"అదికాదమ్మా! సంధ్యను చూడకుండా నేనెలా ఉండాలి?

సంధ్యతో ఒక్క రోజు కూడా మాట్లాడకుండా ఉండలేను... ఇప్పుడు తను నెలలకొద్ది కనిపించకుంటే..." మెల్లగా అన్నాను.

"సంధ్యంటే ఎంత ప్రేమరా... ఇప్పుడే ఇంత ప్రేముంటే రేపు నిన్ను కాదని వేరే పెళ్లి చేసుకుంటే..."

అమ్మ ఆ మాట అనగానే నొసలు ముడివేసి "అమ్మా! ఏంటమ్మా నువ్వు చెప్పేది? సంధ్యను నేను పెళ్లి చేసుకోవడమేంటి?" అన్నాను.

"అంటే...ఇప్పుడు ప్రేమించి రేపొద్దంటావా? బాగుందిరా...బాగుంది!"

"అమ్మ! నిజంగా సంధ్యను నేను ప్రేమిస్తున్నానా? ఇదంతా ప్రేమేనా?"

"ఒరి మొద్దు! నువ్వు పేమిస్తున్నావ్ కాబట్టే సంధ్యను విడిచి ఉండలేవు" అంది నా తలమీద మొట్టి.

"ఏమో అమ్మ! నువ్వు ప్రేమంటున్నావ్!. సంధ్య ఏమో స్నేహమంటుంది. మిత్రులు ఏమో ఎగతాళి చేస్తున్నారు... నాకు మాత్రం అర్థం కావట్లేదు..."

కొన్ని నిమిషాలపాటు మా మధ్యన మౌనం ఆవరించింది.

"సర్లే! పదా కాస్త ఎంగిలి పడదాం...!" అంది అమ్మ.

000

"మురళి! మురళి!" అని పిలిచే సరికి అమ్మ లేచి డోర్ తీసింది. ఎదురుగా సంధ్య. సంధ్య మెల్లగా లోపలికి వచ్చి కుర్చీలో సెటిలయ్యింది.

"ఆంటీ! మురళీ..."నసిగింది.

"వాడు ఇంకా లేవలేదమ్మా! మొద్దు! లేచేసరికి ఎనిమిది కావల్సిందే...!" అంది నవ్వుతూ.

సంధ్యకూడా పెదాలపై చిరునవ్వును తెచ్చుకుంది.

సంధ్యను చూస్తూ ఉండిపోయింది అమ్మ.

'ఎంత అందమైన మొఖం! చందురునికైనా మచ్చుందేమోగాని ఈ పిల్లకు మాత్రం లేదు. తామర పువ్వోలే ముద్దుగా ఉన్నాయి కళ్లు. ఎంత ముద్దొస్తుంది పిల్ల! మా వాడు చెప్పుంటే ఏమో అనుకున్నాను... వాడికి మనసుంది! నిజానికి సంధ్య నా కోడలైతే...? ఆ...అవన్నీ జరిగేవా ఏంది? చూసి మురిసిపోవాల్సిందే!...'

"సరే ఆంటీ! నేను వెళ్లొస్తాను.. మురళికి చెప్పు నేను వెళ్లాననీ..." అని బయలుదేరింది సంధ్య. ఆ మాటలన్నీ నా చెవిన పడ్డాయి. అమ్మ చెప్పగానే గబగబా లేచి స్టేషన్‌కి బయలుదేరాను. నేను స్టేషన్‌కు చేరుకున్నాను. కాని అప్పటికే ట్రైన్ కనుమరుగైంది.

000

మళ్లీ చూసే సరికి అక్కడ సంధ్య లేదు. సంధ్యతోపాటు ట్రైన్ కూడా లేదు. వెనెక్కి తిరిగి చూసి గుండెలపై చేయివేసి ఊపిరి పీల్చాను'. 'సంధ్యా' అని పిలిచాను. అంతే! సంధ్య ఒక్కసారే వెనెక్కి తిరిగింది. అప్పుడు నా తనువు జల్లుమంది. వస్తుంది. నావైపే వస్తుంది. నాకాళ్లు చేతులు ఆడటం లేదు. ఆమె కళ్లలోకి సూటిగా చూడలేకపోయాను. శిరస్సు వంచి మౌనంగా నిల్చున్నాను.

"ఏంటి? ఎక్కడికెళ్లావ్?" ఆ మాటలు వినిపించాయి ఆమె తీయనైనా గొంతులోంచి. చాలా రోజులనుంచి విన్నాను సంధ్య నోటి నుంచి ముత్యాల్లాంటి మాటలు. చూశారా? సంధ్య నన్ను గుర్తుపట్టింది. నిజంగా సంధ్యకు నా మీదే ప్రేమే...! మెల్లగా తలపైకెత్తాను. ఆశ్చర్యం! అక్కడ సంధ్యలేదు. సంధ్యకోసం చుట్టూ వెతికాయి నా కళ్లు. అక్కడ సంధ్య నడుము మీద చేయివేసి కుంటుతూ నడుస్తున్న అతన్ని చూసి నిర్ఘాంత పోయాను.

000

కొన్ని రోజుల తర్వాత తెలిసింది... అతనితోనే సంధ్య జీవితమని! అయినా నా మనసు నిలకడగాలేదు. అనుక్షణం ఆమె జ్ఞాపకాలను తలచుకుంటూ ఉండిపోయాను. మళ్లీ కొన్ని రోజులకు తెలిసింది నేను చేస్తున్నది తప్పు అని! ఆమె ఓ తోడును వెతుక్కొని సుఖంగా ఉన్నప్పుడు... నేను ఆమె గురించి కలలు కనడం వ్యర్థమనుకున్నాను.